# మోసం చేసిన మోసం

వచ్చాడయ్యా! ఒంటి గుఱ్ఱాన్నెక్కి—(జట్కాబండే అనుకోండి) ఇలపాటి వేంకటేశ్వరరావు బహద్దరుగారు. వారు రథాన్ని దిగారు. వెంటనే మా పాకలోకి విచ్చేశారు. ముఖం గంభీరంగా—వారి అగణంగా ఉంది. జోరువర్షంలో, హోరున వీచే గాలిలో. అతి క్లిష్టమైన కార్యాన్ని సాధించను, దీక్షాకంకణము ధరించి, తరలిన ఏ చారిత్రక నాయకుని బోలువెట్టి, కారిగిన జుత్తును సవరించుకొంటూ, రాలిన వర్షబిందువుల గులుపుకొంటూ, ముందుగా కనుపించిన మా అన్నయ్యను పలుకరించారు.

ఆనాడు ఆదివారం. అధికారిక కబంధ హస్తాలలో నలిగి, వారి బంగారు చిత్రాలనూ, సాగరాదేశముల నిర్వర్తింపలేక, భగభగ మండే ఎండలో తల పించు వారి వనిత సత్కార్యముల నెరవేర్చలేక, క్లేశపూరిత స్నిగ్ధ, స్నిగ్ధ శీతల కాలంలో, ఇరుముల నడుమలలో బుజుకులెత్తే ఎక్స్ జి ఓ. లకు పరమపవిత్రదినం. ఆనాడు కూడా, అధికారుల అనధికార ఆదేశముల నిర్వర్తింపవలసి వచ్చిందంటే, అన్నిటికన్నా లోకంలో, ఆరోగ్య లోపమే అంటారు. అందుకే అర్ధాంగి రాజరాజేశ్వరి (పుణ్యమూర్తి) సౌజన్యంలో లీనమై, మనో ప్రపంచము—అవి ప్రపంచమువంగు కొలిచే సమస్తలోకంలో ఆ పాటి బహదూరు గారి ఆగమనము ప్రకటింపబడింది. వారి చెల్లెలు రాజేశ్వరిగారి ముఖశ్రీ, వదినగారు వన్నెలతో, ఒక్క త్రుటికాలం జాజ్వల్యమానమయింది. కన్నెత్తి నన్ను చూచింది. అరుణ కపోలాలు, దాచుకొనే ఆకారం కనుపించక, తుళ్లుతున్నది. అది అన్నగారికి స్వాగతాన్ని పలికేందుకనుకొన్నా. నా స్థితి వేరుగా ఉంది. ఎన్నో ఉత్తరాలు వ్రాసినా, ఎన్నో ఆహ్వానాలు పంపినా, ఆంధ్రరాజధానిని వదలక 'పనబన—కృష్ణవేణిని, విజయవాటికను అధిగమించి వచ్చే నాజీ వీడుకు, వారు వచ్చుటకు వైముఖ్యాన్ని ప్రకటించారే!! మరి ఏమికతమున వచ్చారు, ఏకతమ్మునకు?? నానుండి వారికి ఆహ్వానము లేదు. వారినుండి, వచ్చే వర్తమానము లేదు. మరి ఎందుకు వచ్చినట్లు? కొంపతీసి, కొంపలో నివారిపై యుద్ధము ప్రకటించి 'బావా! వచ్చితి నీ సహాయమునకై, బన్నమ్ము భేదింపగా' అనిరా లేదు కదా!!

ఆదివారాన్ని అనుభవించలేక పోయానే అనే చింత ఒకవైపు—దేవిగారి సోదరుల ఆగమనము వేఱొకవైపు—మనస్సున ద్వైధీభావాన్ని నెలకొల్పాయి. వెళ్ళి పలకరించడం కనీస ధర్మం. "ఓహో! బావగారా! ఎప్పుడురాక" అని పలుకరించాను. వారు మాత్రం హుందాగా కళ్ళతో నవ్వారు. దాన్ని వివరంగా నేను అర్థం చేసికోవచ్చు నా కరమయింది "గాబ ధాని రాజసము." కానీ పోగి, ముక్తసరిగా "ఇప్పుడే" అని సెలవిచ్చారు "చిత్తమని" గొణుక్కుంటూ శీతల పానీయాలు పురమాయించడంలో నిమగ్నుడనయ్యా.

వచ్చి నిముసమైనా కాలేదు. ఉపాహారానికి ప్రారంభోత్సవం జేస్తూ, ప్రారంభించాడు. "ఊరక రారు మహాత్ములు అని మనస్సులో అనుకొంటున్నారు కదూ" వేకిలిగా ప్రశ్నించారు. ప్రశ్నకు సమాధానమిచ్చుటకు ముందే, వారే అందుకొన్నారు. "అవును బావా! అర్జంటుగా, మీ పెద్దత్తగారు పంపితే వచ్చా" అర్జంటుపని నాతో ఉన్నదనగానే, నాకు కంపరమెత్తింది.

ఇహ "పెద్దత్తయ్య" మాట వినేటప్పటికి ముచ్చెమటలు పోయసాగాయి. అందుకు కారణం లేకపోలేదు. మా పెద్దత్తగారు పయాన మా అత్తగారి అక్కగారు. నిక్కచ్చి మనిషి. మాటలు చాల కటువు. హృదయం మంచిది. నిస్సంకోచంగా, నిర్మొహమాటంగా, నిరాఘాటంగా మాట్లాడేవాళ్ల లిస్టులో, ఆమెదే మొదటి పేరు. "అఖిల భారత నిక్కచ్చి మనుష్యుల పోటీ" పందెంలాంటిదొకటి ఏదైనా ఉండి ఉంటే, అందులో మా పెద్దత్తగారు పాల్గొని ఉంటే, ఫస్టు ప్రైజు ఆమెదే. ఆమెగారే, నా పెళ్ళప్పుడు, అనుకొన్న దానికంటే, ఆరువేల చెక్కులు మరీ ఎక్కువ తెప్పించింది. అసహాయత్వము ప్రకటిస్తే ఆగిందా! తెచ్చేవరకు తీవ్రంగా పోరాడింది. పట్టుపట్టిందంటే, అంతు తేలేవరకు వదలని వ్యక్తి. సంప్రదాయాలంటే, సంపూర్ణ విశ్వాసం, ఆచరణలో అవగులు దాటే కీపిక, అమలిత టిస్టు, ఆమె లక్షణాలు. అందుకే ఆమె అంటే అందరికి భయంతో కూడిన భక్తి. ఆమె ఆజ్ఞ అయింటే లో కుగ్రీవాజ్ఞ. ఇలాంటప్పుడు పెద్దత్తగారి ఆదేశాన్ని తెచ్చాడంటే, గుండెలు దడదడలాడటం, అసహజమేమీ కాదు నా స్థితిని గమనించారు కాబోలు బావగారు చిలిపిగా నవ్వారు. నా కొక ప్రక్క సహించరాని మర్యాఘాతం! వేఱొకప్రక్క పెద్దత్తగారి ఆదేశ శ్రవణోత్సుకత! ఏ భావం తెలియకుండా, సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తూ నేఅడిగాను "ఏమన్నట్లు పెద్దత్తగారు ఎందుకు పంపించారు?" బావగారు. ఈసారి నా వైపు బాగా చూశారు. ఆ చూపులో 'తొందర పడకయ్యోయీ! ఊహాయించుకొంటేకదా, ఏతద్వృత్తాంత విస్ఫులీకరణ' అన్న భావం గ్రాహ్యం బావగారి మధ్య రాజకీయ నాయకులలాగ, తూచి తూచి మాట్లాడడం నేర్చుకొన్నారు. వారి విస్ఫులీకరణ మళ్ళీ ప్రారంభమయింది—'ఇది ఆషాఢమాసం కదండీ' అన్నారు. కాదని ఏ నరమానవుడన్నాడా—అని విస్తుపోయి మాశా. ఆషాఢమాసానికీ, వారి ఆగమనానికీ గల బాదరాయణ సంబంధమేమిటా అని, ఆలోచించా. వారే మళ్లీ సాగించారు 'ఆషాఢమాసంలో అత్తలు కోడళ్లు ఒకే గడప దాటకూడదు-ఒకేయింట ఉండకూడదు.' వారి సంభాషణా సరళిలోని గూఢార్థం లీలగా స్ఫురించింది. కొనిమ్మని ఓమ్మనకుండా, వింటూ కూర్చున్నా. 'మా పెద్దమ్మ చెప్పిన దేమంటే....' వారి మాటలు—నిక నిశ్చేష్టితలో లేను ఇరిచగా బయటికి వెళ్ళాను. అర్థంకాని మా అమ్మగారు, మా అన్నయ్యవైపు తిరిగింది. మా అమ్మగారివైపు మా అన్నయ్య బహుశా ప్రశ్నార్థకంగా చూసి ఉంటాడు. అందుకే, అతను ముందు మందస్వరంతో 'అల్లుడుగారు, చెల్లెలిని పిలుచుకొని పోను వచ్చారు' అని గుసగుసలాడాడు. 'అర్థం చేసికొన్నాను లేవయ్యా! తమరి ఆగమన వృత్తాంతము' అనేలాగు చూసింది, అల్లునివైపు, మా అమ్మ - ఒకేఒక త్రుటికాలం.

ఫత్రంబును కేలధరించి, భృత్యుండు (మాజవాను సన్యాసిరావు సుమండీ) వెంటరా, బయలుదేరాడు, వైరుకి బావ బహద్దరుగారు. అన్నగారి కోరకై ఆగుర్రాపసే, అవలోకనేశ్వరి రాజేశ్వరి, చివ్వాకి చెక్కిళ్లు, చెమ్మగిల్లాయి. ఈ అకాల, అకారణ, అసందర్భ, అనుచిత శోకానికి, కార

(49-వ పేజీ చూడండి)

# మౌనం చేసిన మోసం

(6వ-పేజీ తరువాయి)

కాలు మన్ను నుండి మిన్ను వరకూ వెదికా. కాని కనిపించలేదు. పిదప అమ్మనడిగాను. ఆమె అన్నదికదా, 'ఓరి బుల్లినాయనా! కథలు అల్లగలవు. కలముపట్టి క్రమభావనా పరిమళ కావ్య కల్పలతను సృజింపకలవు. కాని కాంతా కాశ్యపి, క్వాచిత్క భావాలను, తెలిసికొన నీతరమా!' ఆ మాటలామె అంటూఉంటే, ఆమె ముడతలుపడ్డ నుదిటిపై ఏదో అజ్ఞాత జ్యోతి రేఖగా భాసించింది. ఆ వెలుగులో నా మాతృమూర్తిని చూడటం ఇదే మొదటిసారి. ముమ్మారుచ్చరించాను 'కాంతా కాశ్యపి' అనే సమాసము. ఓహో! స్త్రీకి ఎంత సమున్నతస్థానమొసంగబడినది!! ఎంత పవిత్రత ఆపాదింపబడినది!! నిజమే - వారి భావాలు కొన్ని క్వాచిత్కాలు. అర్థముకావు. నాకొక క్రొత్త అనుభవం అలవడింది.

బావగారు షికారునుండి మరలివచ్చారు. వారు కృతనిశ్చయులై నారనుకొంటా. ముఖాముఖి ఎదురొక్కనే వీరునిలాగ 'మతి ఈ వేళ ప్రయాణం — ఆఖరి కారులో — ఏమంటారు' అన్నారు. ఎంతటి ధూర్తత్వం!! అన్నీ నిశ్చయించుకొన్న పిదప నాతో మంతనాలెందుకో!! ఉండబట్టలేక, అదే పైకి అన్నాను. బావగారి భాసుర మోహనమూర్తి చిన్నబోయింది. 'మీరనుమతించనిదే, పిలుచుకొనిపోవడానికి, ఎన్ని గుండెలు కావాలి' అన్నారు మెల్లగా. ఆ అమాయకుని శీఘ్ర పరాజయము, నాకుకూడ మనస్సు చివుక్కుమనిపించింది. 'తాపీగా, రేపాళ్లో చిద్దాం' అన్నాను. ఈ రేపు అనేది రాకుండా ఉండవలెనని కోటి దేవుళ్ళను ప్రార్థిస్తూ - గంగిరెద్దులాగ బావగారు తలాడించారు. వెళ్ళబోయే నన్నాపి, 'మంచి రోజు గా చూడండి' అన్నారు.

శ్రీమతి గారు సంసారానికివచ్చి నాలుగు నెలలయింది. చిలిపిపనుల పుట్ట. ఆఫీసునుండి పరధ్యానంగా గడపలో కాలు పెట్టడమే తరువాయి, తలుపుచాటుననుండి కూత పెట్టి భయపెడుతూంది. అజాగ్రత్తగా మసలినామంటే, అనాటిదో, ఒక పరాభవం తప్పదు. అన్యమనస్కుడనై ఉంటేచాలు, చెంపమీద ఏదో గిలిగింతలవుతుంది. చూపుతూపులతో, రాగపాశాలతో, నన్ను తన ఆరాధ్యదైవాన్నిగా చేసికొని, మల్లెపు పువ్వులతో అర్చించడం, ఆమెలోని ఆధిక్యత. ఆమె ఒక మాసం వదలి వెడుతుందంటే, ఏదో బాధ.

ఆది వరాహమూర్తి ప్రతిబింబాల స్వైర విహారమణిగింది. వాని ఘుర్ఘురధ్వానం మందగించింది తాటాకుల మా పాకలో అనధికారంగా నివాస మేర్పరచుకొనిన, గిజిగాళ్ళ గుజగుజలు, ప్రథమ యామ యామిని హృద్బరికలో లీనమయ్యాయి.

శ్రీమతి ప్రక్క చేరింది. ఆమె వదనంలో లేశమైన హాసంలేదు. ఆమె కదలికలలో హావంలేదు. ఆమె మౌనం దాల్చింది. ఆమె అంత గంభీరంగా ఉండటం నే నానాడే చూశాను. ఆ మౌనం నాకు అనల్పమైనశిక్ష. ఆమె మృదుపల్లవపాణిలో ఆమె సంపే శాసనుంచా. నాహృదయం బరువెక్కింది.

మరుసటిరోజు సోమవారం. దశమి.మంచి దినమన్నారు పెద్దలంతా. ఆఫీసునుండి నేను వచ్చునప్పటికే, ప్రయాణానికి దేవిగారు, వారి అన్నగారు, సిద్ధమై ఉన్నారు. తిన్నగా కారుస్టాండు చేరుకొన్నాం. ఇంకా విజయవాడకు వెళ్ళేకారు బయలుదేరుటకు అరగంట టైముందని కనుగొని వచ్చాడు జవాను సన్యాసిరావు. బావగారు ఫ్రంటుసీటు రిజర్వు చేసికొనడంలో, నిమగ్నులై ఉన్నారు. అన్నయ్యగారు జవాను సన్యాసిరావును వెంటబెట్టుకొని దగ్గరలోనున్న హోటల్లో దూరారు. మిగిలింది నేను, నా శ్రీమతి. ఆమె ఆనాటి ప్రవర్తన చాల చిత్రంగా ఉంది. ఆదివారంనాడు, పుట్టింటికి వెళ్లవలెనని చూపిన మోజు, ఈరోజు లేదు. ఉదాసీనంగా ఉంది ఇంత త్వరగా ప్రయాణమై వెళ్లడం, ఆమె అభీష్టం కాదేమో? ఆమె ఉదాసీనమైన వైఖరి గ్రహించేసరికి, ఆమెపై నున్న కించిత్కోపము నాలో మాయమయింది. తనకు వెళ్ల నిష్టములేకున్నా, వెళ్ళడం నిర్బంధమైనందున వెళ్లుతూందని, ఆమెవల్ల తెలిసింది. ఆమె కనుగొలకుల తొణికిన అశ్రువులు నన్ను అప్రతిభు నొనర్చాయి. ధైర్యము జారిపోయడం సమాప్తి అయింది. కారు 'బాంయి-బాంయి' హారన్ విన్పబడ్డది. బరువు గుండెతో కారుదిగాను. ఏదో అర్థంకాని ఆవేదన. ఆవేదన అనుటకన్నా, ఆందోళన అనడం సరి అనుకొంటా. ఆమె కన్నీరు కారుస్తూ చేయి ఊపింది. నాకు ప్రతిగా చేయి ఊపుటకు కూడ ఓపిక లేకపోయింది. నా సర్వశక్తుల్ని దొంగిలించుకొని వెడుతుందనిపించింది. నిశ్చేష్టుణ్ణయి నిలబడ్డ నాపై తెల్లతెల్లని నీరదాలు, చల్లచల్లని జల్లు చల్లాయి. అందులో ఎంత సానుభూతి ఉందో, కళాహృదయులకే తెలుసు.

ఇంటికి తిరిగి వచ్చా. అమ్మ 'కోడలు వెళ్ళిందా' అని అడిగింది. తలవూపి, కలయ చూశా. ఇల్లంతా, బావురు మంటూంది. ఆమె ఉన్నప్పుడు ఎన్ని అలుకలూ— ఎన్ని కులుకులూ—ఎంత సందడి—ఎంత సంబరం. ఇప్పుడంతా శూన్యంలాగుంది. నిశ్శబ్దం, మా పూరిపాక నావరించి, ఏలుతూంది—'కళతప్పె, జీవనావాసముల, వయస్య!' అని ఘోషించింది, నా అంతరాత్మ.

దీనికంతటికి మూలకారణం ఏమిటా అని, పర్యాలోకము చేస్తే తేలేది ఆషాఢమాసం. ఇంతకుముందు నేననుకొనేవాడిని ఆషాఢం అదృష్టాలిస్తుందని, ఆషాఢం ఆనందం కూర్చుతుందని. ఎంతో గొప్ప విశ్వాసమున్న నాకే ఆషాఢమాసం చేసిన మోసానికి, దానిపై విశ్వాసరాహిత్య తీర్మానం మూపాదింప వచ్చు. ప్రాణముండి చలించే జీవులు మనకు హాని తలపెట్టుటలో, వింత లేదు. కాని ప్రాణంలేని. అలాంటి, ఈ ఆషాఢం, ఎంత ద్రోహం తలపెట్టింది! ఎంత వియోగం కల్పించింది! అందుకే కాబోలు ఈ పేరట చలామణియయ్యే ఆషాఢభూతుల్ని ఎవ్వరు, దరిదాపు చేరనీయరు.

ఓహో! మాసమా—

నీవు చేసేదింత మోసమా!!

★


# ఋతుక్రమం ఆలస్యమైతే

విచారపడవద్దు. పేరొందిన దేవి పిల్సు వాడండి. ఇండియాలోను, విదేశాలలోను ఈ పిల్సు వాడినవారు అయాచితంగా అనేక యోగ్యతా పత్రములను పంపియున్నారు. సూచనలు: "దేవిపిల్సు", ముఖ్యంగా ఆలస్యమైనా, క్రమంగా కాకపోయినా, బాధతోకూడిన, లేక ఆగిపోయిన బహిష్టు మరియు అమెనోరియా, డిస్మెనోరియా, ల్యుకోరియా మొదలైన అన్నిటికి దేవీపిల్సు బాగుగా గుణం ఇచ్చును ఖరీదు: పూర్తి కోర్సు 28 బిళ్ళలు రు. 11/-సగం కోర్సు 14 మాత్రలు రు. 6-8-0 (వి. పి. పి. అదనం) ప్రతిచోటా దొరకును.




సీనుఅండ్‌కంపెనీ, 28 K. తాండవరాయ గ్రామణివీధి, తండయార్ పేట, మద్రాస్-21.

(Advt. Permitted under G. O Ms. No. 1121, Health.)